
# పైశాచికత్వం

తిప్పావఝుల సుబ్రహ్మణ్యం



**ఉదయం తొమ్మిది గంటలు. భారత దేశం స్వాతంత్ర్యం గడించి ఏభై సంవత్సరాలయినా ఇంకా అభివృద్ధి చెందలేదనుటకు నిదర్శనంగా రోడ్లపై బురద. ఊరికి దూరంగా హరిజనవాడ. పాఠశాల ప్రాంగణం ముందు చిన్న సరస్వతీ విగ్రహం.**

ప్రార్థన అయిపోయింది. విద్యార్థులు క్లాసు రూము లోనికి ప్రవేశించారు. అంబేద్కర్ పుణ్యమా అని రాజ్యాంగంలో ఎన్ని హక్కులు ప్రవేశపెట్టబడినా మేము ఇంకా వెనుకబడి యున్నామనుటకు చిహ్నంగా చింపిరి తలలతో, మాసిన గుడ్డలతో ఒక్కొక్కరుగా విద్యార్థులు బడికి లేటుగా వస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానానికనుగుణంగా రేడియో ద్వారా బోధింపబోయే పాఠాన్ని పిల్లలకు ముందుగా వివరించుచున్నారు ఉపాధ్యాయులు.

తన రెండేళ్ళ బిడ్డతో అప్పుడే క్లాసులోనికి వచ్చిన ప్రవళిక కుర్చీలో కూర్చుని పాఠాన్ని వినసాగింది. కాని మనసు మాత్రం ఆలోచనలతో సతమతమవుతుంది.

ప్రొద్దున్న ప్రక్కింటాయన వచ్చి "రాత్రి మీవారు ఫోన్లో మాట్లాడారమ్మా! ఈ రోజు స్కూలుకు వచ్చి ఎలాగైనా నా బిడ్డను నేను తీసుకొనిపోతాను. అడ్డురావద్దని మీకు వార్నింగ్ ఇచ్చాడు" అని చెప్పిన మాటలకు ప్రవళిక ఒళ్ళు జలదరించింది. అయినా తేరుకొని "బాబాయ్! ఆయన సంగతి మీకు నేను చెప్పానుగా! మీరే నాకు ఆధారం. ఆ దుర్మార్గుడు స్కూలుకు వచ్చి ఏదైనా చేయవచ్చు. ఆయన స్కూలుకు వస్తే ఆయన బారినుండి మీరే నన్ను కాపాడాలి. ఏది ఏమైనా నా బిడ్డను వదలి నేనుండలేను" అని ప్రాధేయపూర్వకంగా సమాధానం ఇచ్చింది. అయినా మనసులో అలజడి.

❊ ❊ ❊

భర్త తన మేనమామ కుమారుడే! అమ్మా నాన్నలు బంధుత్వం కల్సిపోతుందనే ఉద్దేశ్యంతో తమకు వివాహం జరిపించారు. పెళ్ళయిన పిమ్మట అతని నిజ స్వరూపం బయటపడింది. పచ్చి తాగుబోతు, తిరుగుబోతు అయిన అతనితో కూతురు నిచ్చి ఎలా పెళ్ళి చేశారో తెలియదు. ఇంటర్మీడియెట్ పాసయిన తను తల్లిదండ్రుల కోర్కె కాదనలేక ఈ నరక కూపంలో పడింది.

పిల్లలు పుట్టాక గాడిలో పడతాడనే అత్తామామల సలహాపై ఎలాగో జీవనాన్ని గడుపుతున్న ప్రవళికకు బిడ్డ పుట్టిన నాటి నుండి భర్త వేధింపులు ఎక్కువయ్యాయి. అదృష్టవశాత్తు టీచింగ్ ట్రైనింగుకి దరఖాస్తు చేసిన తనకు సీటు రావడం, తల్లిదండ్రుల సహకారంతో శిక్షణ పూర్తి చేసిన తనకు కలువాయి మండలంలోని గాజువాక హరిజనవాడ స్కూలులో టీచరుగా పోస్టింగు రావడం జరిగింది. ఇకనైనా కష్టాలు గట్టెక్కుతాయని భావించిన ప్రవళికకు నానాటికి కష్టాలు అధికమయ్యాయి.

పెద్దల సలహాపై భర్తతోపాటు తను ఉద్యోగం చేస్తున్న గ్రామంలోనే కాపురం పెట్టింది. భార్య ఉద్యోగం చెయ్యటం, ఆమె ఉద్యోగం చేసే ఊర్లో కాపురముండటం, తను బిడ్డకు సంరక్షకునిగా ఉండడం భరించ లేక పోయాడు భర్త. తనకు ఎవ్వరితోనో సంబంధముందని కాకపోతే ఆ ఊర్లోనే ఉండాల్సిన అవసరమేముందని తనను మానసికంగా, శారీరకంగా హింసింపసాగాడు.

కాలం ఎంతగా మారినా కరుడు కట్టిన నికృష్టపు బుద్ధులు మారవని తన వికృత చేష్టలద్వారా ఋజువు చేశాడు. తన్ను అనుమానించి కొట్టడం, పిల్లవానిని తీసుకెళ్ళిపోతానని బెదిరించి తన దగ్గర డబ్బులు గుంజటం మొదలెట్టాడు. ఆ డబ్బుతో పట్నంపోయి విచ్చలవిడిగా తిరిగి వారానికో, రెండు వారాలకో ఇంటికి రాసాగాడు.

ఆడది సహనానికి మారుపేరు. కాని ప్రవళిక భర్త వికృత చేష్టలను భరింపలేక పోయింది. తల్లి దండ్రులతో, అత్తామామలతో చర్చించింది. వారి సలహాపై విడాకుల కోసం కోర్టును ఆశ్రయించింది. కోర్టు వారిచ్చిన నోటీసును చూడగానే దీనిని సహించలేక పోయాడా మగధీరుడు. అందుకేనేమో! ఫోనులో ఇలా తన్ను బెదిరించటం.

❈ ❈ ❈

ఓరోజు ఎప్పటిలా స్కూల్లో ఉన్న ప్రవళిక పసివాడి ఏడుపుతో ఉలిక్కిపడింది. క్రూరాతి క్రూరంగా కత్తితో నిలబడి పసివాడిని లాక్కున్నాడు భర్త. నోటికి అదుపులేకుండా వాదులాడాడు. ప్రవళిక మాత్రం ప్రాధేయపడింది. కన్నీరు పెట్టుకుంది. బిడ్డ లేకుండా తను బ్రతకలేనంది. కన్నబిడ్డకోసం కాళ్ళావేళ్ళాపడింది. అహంకారం, పైశాచికత్వం నిలువెల్లా నిండిన ఆ పచ్చి తాగుబోతుకు ఇవేమీ పట్టలేదు.

పొలాలకు పొయ్యే వాళ్లంతా వీరి అరుపులు, ప్రవళిక బ్రతిమలాడటం చూస్తూనే వున్నారు. స్వంత బావ గదా? ఇవంతా బెదిరింపులే అని అనుకుంటున్న వాళ్ళంతా నిశ్చేష్టులయ్యే విధంగా చేతిలోని కత్తితో తను తాళి కట్టిన భార్యను మూడు సార్లు పొడిచి చంపాడు. "అమ్మా!" అనే ఆర్తనాదంతో బిడ్డడినే చూస్తూన్న ప్రవళిక ప్రాణం అనంత వాయువులో కలిసిపోయింది.

"దగ్గరకు వస్తే చంపేస్తా! కట్టుకున్న పెళ్ళాన్నే నరికేసిన నాకు మీరొక లెక్కా!" అంటూ ప్రేలాపనలు చేస్తున్న ఆ నరరూప రాక్షసునికి దగ్గరకు చుట్టూ చేరిన గ్రామస్తులెవరూ పోవటానికి సాహసించలేదు.

పోలీసులు వచ్చి రంగప్రవేశం చేసేవరకు ఆ పిశాచి అక్కడనుండి కదల్లేదు. పైగా చొక్కా విప్పి, దర్జాగా నిలబడి మహారాజులా "మీ కోసమే ఎదురు చూస్తున్నాను" అని వారికి లొంగిపోవడాన్ని చూస్తున్న జనం ముక్కున వేలేసుకున్నారు. ఈ దారుణ సంఘటన చూడలేనట్లు సూర్యుడు మబ్బుల చాటున కొద్దిసేపు దాక్కున్నాడు.

చుట్టుప్రక్కల ప్రపంచం అన్నా, పోలీసులన్నా, చట్టాలన్నా పిసరంత భయంకూడా లేని ఈ నరరూప రాక్షసుల అంతం ఎప్పుడు? కనీస రక్షణ కూడా లేని చోట్ల ఎలా పని-

## బిపాసా మిథున్ కోడలైతే...?



**బెం**గాలీ సుందరి బిపాసాబసు డిస్కో డ్యాన్సర్ మిథున్‌చక్రవర్తికి కోడలైతే ఎలా ఉంటుంది? దీనికి సమాధానం రెండు రకాలుగా చెప్పేవారున్నా, అది మాత్రం వాస్తవ రూపం దాల్చింది. మిథున్ కొడుకు మోమీని బిపాసా పెళ్ళాడింది. నిజమనుకోకండోయ్! బెంగాలీచిత్రం 'అమెరికా అమెరికా'లో మోమీ జంటగా బిపాసా నటిస్తోంది. వీరిద్దరికీ ఈ చిత్రంలో వివాహం జరుగుతుంది. ఆ తర్వాత ప్రధాన కథంతా నడుస్తుందని చిత్ర యూనిట్ చెబుతోంది. నిజం కాకున్నా, తన అభిమాన నటుడికి సినిమా లైఫ్‌లో కోడలైనందుకు బిపాసాకి కంగ్రాట్స్ చెబుదామా!

చెయ్యాలి? ఆత్మవిశ్వాసంతో, నూతన జీవితంలోనికి అడుగిడాలనే ఉద్దేశ్యంతో ఉద్యమించు ప్రవళికలాంటి స్త్రీలను పట్టపగలు, పాఠశాల ఆవరణములో అభం, శుభం తెలియని పనిపిల్లల సమక్షంలో హత్యచేయడం ఎంత ఘోరం! ఎంత అమానుషం!

కథ రాయడం పూర్తయింది. వ్యక్తిగత కారణాల మీద గాజువాక వచ్చిన నాకు, గ్రామస్థులు మూడు మాసాల క్రిందట జరిగిన ఈ కథను పూసగుచ్చినటుల చెప్పటం - ఈ దారుణ సంఘటన పిమ్మట స్కూలు ప్రధానోపాధ్యాయుడు మెడికల్ లీవు పెట్టి వేరే ప్రాంతానికి బదిలీ చేయించుకోవం - తమ ఎదుట జరిగిన ఈ దారుణాన్ని చూసిన గ్రామస్థులు తమ పిల్లలను ప్రక్క స్కూలులో చేర్పటం - పాఠశాల మూత పడడం - ప్రవళిక దెయ్యమై రాత్రిళ్ళు ఆ స్కూలు పరిసరాల్లో తిరుగుతున్నదనే పుకార్లు - నా మనస్సును అల్లకల్లోలం చేశాయి.

ఏది ఏమైనా ప్రవళికలాంటి అమాయకురాలైన యువతులు, నరరూప రాక్షసులైన తమ భర్తల చేతుల్లో ప్రాణాలను కోల్పోవడం దారుణం. ఇలాంటి నరకాసురు లను సంహరించేందుకు భగవంతుడు మరల ఎప్పుడు అవతరిస్తాడు? ❈

**(నెల్లూరు జిల్లా యు.టి.ఎఫ్ వారు 2004 సెప్టెంబరులో ప్రచురించిన కరపత్రం ఆధారంగా)**

